## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:317 | శుక్రవారం జూన్ 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

**పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది**
**హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం**
**ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది**
**మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం**
**గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి**

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు.

పేజి 2లో ▶





## మూడు రోజుల్లో నీట్ పరీక్ష.. విద్యార్థులకు ఎన్‌టీఏ మెసేజ్




2లో

నీట్–యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (టీూూ) తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేసింది.

## వందలాది డ్రోన్‌లతో విరుచుకుపడిన ఉక్రెయిన్..

**మాస్కోలో నిలిచిన విమాన సర్వీసులు**



2లో

## గనుల రంగంలో సంస్కరణలతో పెరిగిన రాష్ట్ర ఆదాయం

- కూటమి ప్రభుత్వ సంస్కరణలతో గనుల రంగానికి నూతన ఊపిరి
- గత ప్రభుత్వ లోపాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం
- కొత్త మైనర్ మినరల్ పాలసీతో పెరిగిన పెట్టుబడులు
- రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు ఉపశమనం
- టెక్నిషన్ ఫౌండేషన్ ఒప్పందంతో గనుల రంగ డిజిటలైజేషన్



2లో

## ఆక్వా ఫీడ్ ధర కేజీకి రూ.4 తగ్గింపు

- ఆక్వా రైతుల సమస్యకు పరిష్కారం చూపిన సీఎం చంద్రబాబు
- కేజీ ఫీడ్ ధర రూ.112 నుంచి రూ.108కి తగ్గింపు
- ధరల స్థిరీకరణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశం
- ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే సరఫరా
- లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగానికి పూర్తి మద్దతు



**అమరావతి, జూన్ 18 (సదా మీకోసం):**
రాష్ట్రంలో ఆక్వా రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. సీఎం నిర్దేశించడంతో ఆక్వా ఫీడ్ ధరను కేజీకి రూ.4 తగ్గించేందుకు తయారీదారులు అంగీకరించారు. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.112 ధర రూ.108కి తగ్గనుంది. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాష్ట్రంలోని చేపలు, రొయ్యల సాగు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ధరల స్థిరీకరణకు ప్రత్యేక కమిటీ

ఫీడ్ ధరల స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ కమిటీ 20 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని, ఆ తర్వాత ధరలపై తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని మరింత లాభాలు సాధించేలా అధికారులు చూడాలన్నారు.

పేజి 2లో ▶

## ఎవరికోసం.. ఈవిజయోత్సవం...??!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**జూన్ 18 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరిగిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భం పురస్కరించుకొని, విజయోత్సవం పేరిట రైల్వేకోడూరు పట్టణంలోని రాజు కన్వెన్షన్ లో.. కూటమీ పెద్దలుగా భావించుకునేవారీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. ఈ సభ పేరుకు జనసేన, టిడిపి ,బిజెపి పార్టీల కూటమితో ఏర్పడిన ప్రభుత్వం..!! గడచిన రెండు సంవత్సరాలలో ప్రజలకు చేకూర్చిన ప్రయోజనాలను మరియు అభివృద్ధి పథకాలను గురించి తెలియజేసి కూటమి లోని మూడు పార్టీల కార్యకర్తలకు మీ "కష్టసుఖాల్లో, బాధల్లో , సంతోషంలో"

పేజి 2లో ▶



- ఎన్నికల్లో చావో రేవో అంటూ ప్రాణాలను అడ్డుపెట్టిన.. "జన సైనికులు, టిడిపి కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు"... కనిపించకపోవడం..?
- మాజీ ఇంచార్జ్ విశ్వనాథ నాయుడు, బత్యాల చెంగల్ రాయుడు, పంతగాని ప్రసాద్, విశ్వేశ్వర్ నాయుడు, నియోజకవర్గంలోనిఅనేక మంది పెద్దల ఫోటోలు బ్యానర్లో కనిపించకపోవడం..!!

**పోలింగ్ బూత్ ఏజెంట్లు కోసం భూతద్దం పెట్టి వెతుక్కోవడం.. అంటూ కార్యకర్తల మనోవేదన..!!**



## గృహ నిర్మాణ రంగానికి నూతన ఊపిరి



- రెండేళ్లలో 4.50 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేత
- నిర్మాణంలో ఉన్న మరో 4 లక్షల గృహాలను వేగంగా పూర్తి చేస్తాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లబ్ధిదారులకు రూ.50 వేల అదనపు సాయం
- పీఎంఏవై 2.0 కింద 9 లక్షల ఇళ్ల మంజూరు కోసం కేంద్రానికి ప్రతిపాదనలు
- పట్టణ ప్రాంత పేదలకు రూ.3 లక్షల వరకు వడ్డీలేని రుణ సౌకర్యం

2లో

## ఎవరికోసం.. ఈవిజయోత్సవం...??!

మొదటిపేజీ తరువాయి

పాలుపంచుకునేందుకు మీ బాధలు తీర్చేందుకు ప్రభుత్వ పెద్దలం మేము ఉన్నాము, అంటూ భరోసా ఇచ్చి వారిని మరింత ప్రోత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రోత్సాహం ఇచ్చి పనిచేసేలా.. మరియు తిరిగి మూడేళ్ల తర్వాత వచ్చే సాధారణ ఎన్నికలను ఎదుర్కునేందుకు కార్యకర్తను, ఒక్కో సైనికుడిగా తయారు చేసుకుని, వారి నుంచే మంచి నాయకులను తయారు చేసుకుని ఎన్నికలను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , యువ నాయకులుశ్రీ లోకేష్ .. మరియు బిజెపి పెద్దలు మంచి ఆలోచనతో ఈ విజయోత్సవ సంబరాలను జరుపుటకు తలపెట్టి విషయం తెలిసినదే.. ఆమెరకు నియోజకవర్గాలలో కూడా ఈ విధమైనటువంటి విజయోత్సవాలను జరపమని నాయకులను ఆదేశించారు... కానీ, రైల్వేకోడూరు లో జరిగిన కూటమి సభలో స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గెలుపుకై తమ రక్తాన్ని చెమటగా మార్చి, ప్రతిఫలం ఆశించకుండా రేయింబవోళ్లు కష్టించి వైయస్సార్సీపి పార్టీ మూకలను నిలువరించి.. ఎన్నికలలో చావో రేవో అంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి నిలిచి గెలుపు సాధించిన జన సైనికులను మరియు ,తెలుగు తమ్ముళ్లను పూర్తిగా విస్మరించారని.. స్పష్టంగా అర్థం అవుతుంది. మరియు జనసేన.. టిడిపి.. బిజెపి లకు.. చెందిన ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులను పలకరించే నాధుడే లేక కనీసం అత్యంత సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులను కూడా ఆహ్వానించకపోవడం శోచనీయం...!! కూటమి ఎమ్మెల్యే గెలుపులో ముఖ్య భూమిక పోషించిన ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం నాయకులు విశ్వనాథ నాయుడు సభలో లేకపోవడం పలువురిని బాధ పెట్టింది. అలాగే విశ్వేశ్వర నాయుడు , చైర్మన్ కేకే చౌదరి, పంతగాని ప్రసాదు కూడా సభలో లేకపోవడం పలువురు గుసగుసలు పడుతూ చెప్పుకోవడం కనపడింది.

ఎమ్మెల్యే ఎన్నికలు కీలకమైన భూమిక పోషించి చివరి ఐదు రోజుల్లో నియోజకవర్గాన్ని పూర్తిగా సుడిగాలి పర్యటన చేసి జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ కు మరియు టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ రూపానంద రెడ్డి కి గెలుపు భరోసాను ఇచ్చిన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీకి రైల్వే కోడూరు రాజంపేట రెండు నియోజకవర్గాల్లో అభిమాన గణం మెండుగా కలిగి కింగ్ మేకర్ గా పేరుందిన భత్యాల చెంగల్ రాయుడు లేని లోటు స్పష్టంగా తెలిసింది...

కూటమి ప్రధాన నాయకులు, ప్రజాకర్షణ గలిగిన నాయకులు ఎవరు సభకు హాజరు కాకపోవడం మరియు కార్యకర్తలను పట్టించుకునే నాయకులెవరు.. సభను నడపకపోవడం కార్యకర్తలు హాజరు కాకపోవడానికి కారణంగా తెలుస్తుంది... పైపెచ్చు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పలు విధాలుగా అవమానింపబడిన, నిరాదరణకు గురైన కార్యకర్తల మనస్థాపం, వారి గైర్హాజరకు నిదర్శనమని, ప్రస్తుత టిడిపి ఇన్చార్జి కుటుంబ సభ్యులు మరియు జనసేన నాయకులుగా చెప్పుకునేవారు ఎవరు కూడా కార్యకర్తలను కాదు కదా..!! కనీసం ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులను కూడా ఎప్పుడూ పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు వాపోయారు...

కార్యకర్తలు ఎవరు రారు అని ముందే ఊహించిన నిర్వాహకులు.. డ్వాక్రా మహిళలను భయపెట్టో బ్రతిమిలాడో సమీకరించడం జరిగింది.సభకు హాజరైన మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, ప్రముఖ సీనియర్ తెలుగుదేశం నాయకులు చలపతి, మాజీ ఏఎంసి నాగరాజ మొదలు వారు తప్పనిసరి పరిస్థితుల్లో హాజరైనారని తెలుస్తోంది. అంటూ కూటమి అభిమానులు పడటం గమన అర్థం...!! ఇలాంటి పెద్ద నాయకులు కూడా కూటమీ పెద్దల తీరు పట్ల తీవ్ర నిరాశలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సభకు హాజరైన అతి కొద్దీ మంది వేళ్ళ మీద లెక్కించదగిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ లకు చెందిన నాయకులు కార్యక్రమం చాలా పేలవంగా ముగిసిందని ,కార్యకర్తలను పట్టించుకోకపోతే తమకు భవిష్యత్తు లేదని చర్చించుకోవడం కనబడింది... ఈ సభ జరిగిన తీరు చాలా నిరాశకు గురిచేస్తోంది అని, పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో రానున్న ఎన్నికలకు పనిచేయడానికి నిజాయితీ గలిగిన కార్యకర్తలు మూడు పార్టీలకు ఒక్కడు కూడా భూతద్దం పెట్టి వెతికిన కనపడదని, తామందరం కలిసి ఒక మంచి నిర్ణయం తీసుకొని తమ తమ అధిష్టానాలను కలిసి నియోజకవర్గ పరిస్థితిని తెలియజేయాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది...

ఈ విజయోత్సవం ఎవరికోసం చేయాల్సి వచ్చిందో ఆ చెమట చిందించిన తెలుగు తమ్ముళ్లే,, రక్తం చిందించిన జన సైనికులే, సైదాంతిగా పోరాటం చేసిన కాషాయ దళమే లేకుంటే ఈ విజయం అందేదా...??! బత్యాల అండ్ కస్తూరి ద్వయం పనిచేయకుంటే ఇన్చార్జిగిరి ఉండేదా? ఎమ్మెల్యేని వెంటవేసుకుని తిరిగేవాడా...??! అంటూ పట్టణంలోని పలువురు ప్రజలు తీవ్రమైనటువంటి ఆగ్రహాన్ని వెలిబుచ్చడం కనబడింది.

రైల్వే కోడూరు పట్టణం బస్టాండ్ మరియు తోల్గేట్ కూడళ్ళు మరియు డివైడర్లపై వేసిన ఫ్లెక్సీలను గురించి కూడా ప్రజలు పలు విధాలుగా విమర్శించడం కనిపించింది. తెలుగుదేశానికి చెందినతెలుగుదేశం స్థానిక అగ్ర నాయకుల ఫోటోలు గాని, జనసేన కార్యకర్తలను గాని, బిజెపి వాళ్లను గాని ఎక్కడ ప్రదర్శించకపోవడం ,పైపెచ్చు వారి ఓటు వారు వేసుకోలేనివారి బొమ్మలే ఆ శాంతం కనబడడం హాస్యాస్పదంగా ఉందని పలువురు చర్చించుకోవడం గమన రహం..!! ఇదేవిధంగా పరిస్థితి కొనసాగితే కూటమి కాదు కదా .. ఏ పార్టీకి ఒక కార్యకర్త కూడా కనుచూపుమేరలో కనపడే పరిస్థితి ఉండదని... తక్షణం మూడు పార్టీల అధిష్టానాలు రైల్వే కోడూరు నియోజకవర్గం పైన దృష్టి పెట్టి కార్యకర్తల మనోభావాలను గుర్తేరిగి ,గౌరవించి మంచి నిర్ణయాలు తీసుకొని కూటమిని ముందుకు తీసుకెళ్లాలని పలువురు కార్యకర్తలు, సీనియర్ రాజకీయ నాయకులు, తెలుగుదేశం అభిమానులు, జనసేన అభిమానులు, బిజెపి అభిమానులు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు కోరుతున్నారు...

## ప్రత్యేక సమగ్ర సవరణపై బూత్ స్థాయి అధికారులకు అవగాహన సదస్సు

**చింతపల్లి, జూన్ 18 :జనసముద్రం న్యూస్ ప్రతినిధి**





రాబోయే ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంపై చింతపల్లి మండల బూత్ స్థాయి అధికారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, చింతపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల పాత్ర, ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు తదితర అంశాలపై వివరించారు.ఈ అవగాహన సదస్సుకు దేవరకొండ గౌరవ రాజస్వ మండలాధికారి శ్రీమతి పి. పద్మప్రియ హాజరై బూత్ స్థాయి అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే తహశీల్దార్ చింతపల్లి కూడా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో శ్రీ పి. గోవర్ధన్ రావు (స్వామీ), శ్రీ వి. రమేశ్ (స్వామీ) పాల్గొని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చింతపల్లి మండల ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఓటరు జాబితాల ఖచ్చితత్వం కోసం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

## గృహ నిర్మాణ రంగానికి నూతన ఊపిరి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూన్ 18 :**

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం గృహ నిర్మాణ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. గురువారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే 4.50 లక్షలకు పైగా గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించామన్నారు. మరో 4 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం 4 లక్షల ఇళ్లను రద్దు చేసి, పెండింగ్ బిల్లులు నిలిపివేయడం వల్ల పేదలు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.

**పేదలకు అదనపు సాయం, వడ్డీలేని రుణాలు**

ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇళ్లు పూర్తి చేయలేకపోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా రూ.50,000 ఆర్థిక సహాయం అందించిందని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన గృహ స్థలాలలో ఖాళీగా ఉన్న 14 లక్షల స్థలాల వినియోగంపై సమగ్ర సమీక్ష జరుపుతున్నామన్నారు. పట్టణ ప్రాంత పేదల కోసం యూనిట్ వ్యయం రూ.2.50 లక్షలుగా కొనసాగిస్తూ, అదనంగా రూ.3 లక్షల వరకు వడ్డీలేని రుణ సౌకర్యం కల్పిస్తున్నామని, ఆ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు.

**పీఎంఏవై ద్వారా మరిన్ని ఇళ్లు**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) కింద గ్రామీణ ప్రాంతాల కోసం 10.40 లక్షల దరఖాస్తులు రాగా, అర్హులైన 9 లక్షల మంది వివరాలను కేంద్రానికి పంపినట్లు మంత్రి తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో పెండింగ్ ఇళ్ల పూర్తితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ నివాసం కల్పించడమే సంకల్పమని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, సంచాలకులు అరుణ్ బాబు పాల్గొన్నారు.

## మూడు రోజుల్లో నీట్ పరీక్ష.. విద్యార్థులకు ఎన్‌టీఏ మెసేజ్

మొదటిపేజీ తరువాయి

ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు.. పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు."అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా ప్రక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చు" అని ఎన్‌టీఏ సూచించింది."పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే సిద్ధమయ్యారు.. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం" అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3నాటి నీట్-యూజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

## వందలాది డ్రోన్‌లతో విరుచుకుపడిన ఉక్రెయిన్..

మొదటిపేజీ తరువాయి

రష్యా పై ఉక్రెయిన్ వందల డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల కారణంగా మాస్కోలోని అన్ని ప్రధాన విమానాశ్రయాలు మూతపడ్డాయి. దీంతో విమానాల రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

మాస్కో, దాని పరిసర ప్రాంతాలే లక్ష్యంగా ఉక్రెయిన్ వందల డ్రోన్లతో దాడి చేసింది. ఈ నేపథ్యంలో విమానాల రాకపోకలపై అధికారులు ఆంక్షలు విధించారు. రాజధాని అంతటా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. మాస్కో ఆయిల్ రిఫైనరీకి సమీపంలోనూ ఈ దాడులు జరగడంతో అక్కడ పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. భారీగా పొగ కూడా వ్యాపించింది. దీంతో ఇక్కడి రోడ్లపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. జోకోవ్‌స్కీ జిల్లాలోని ఓ అపార్ట్‌మెంట్ భవనాన్ని, మాస్కో శివార్లలోని ఓ షాపింగ్ మాల్ వద్ద డ్రోన్ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల్లో ఎవరైనా ప్రాణాలు కోల్పోయారా అనే విషయం ఇంకా తెలియరాలేదు. దాడులు జరుగుతున్న సమయంలో మాస్కోలోని అత్యంత రద్దీగా ఉండే షెరెమెట్యేవో విమానాశ్రయంలోని ప్రయాణికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీంతోపాటు విమాన కార్యకలాపాలను కూడా పరిమితం చేశారు.

**రష్యాలో ప్రయాణికుల విమానం గల్లంతు.. కట్ చేస్తే**

ఉక్రెయిన్ నుంచి తమ దేశం పైకి దూసుకొచ్చిన 500కు పైగా డ్రోన్‌లను తమ వైమానిక రక్షణ వ్యవస్థలు తిప్పికొట్టాయని రష్యా రక్షణశాఖ తెలిపింది. ఇందులో మాస్కో వైపు దూసుకొచ్చిన 180కి పైగా డ్రోన్‌లను అడ్డుకున్నట్లు వెల్లడించింది. గత రెండేళ్లలో మాస్కోపై జరిగిన అతిపెద్ద దాడి ఇదేనని ఆ దేశ మీడియా తెలిపింది. కజన్ నగరంలో ఆగ్నేయాసియా దేశాల కూటమి (ఆసియాన్) శిఖరాగ్ర సదస్సు జరగడానికి కొన్ని గంటల ముందు ఈ దాడి జరగడం గమనార్హం. ఈ శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పాటు ఆగ్నేయాసియా దేశాల నేతలు పాల్గొనున్నారు. ఇక, ఈ దాడికి సంబంధించిన వీడియోను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి



తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## గనుల రంగంలో సంస్కరణలతో పెరిగిన రాష్ట్ర ఆదాయం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూన్ 18**

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసి, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం గనుల రంగంలో సమగ్ర సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2019-2024 మధ్య కాలంలో జరిగిన లోపాల వల్ల ఖజానాకు రూ.19,137 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుత సంస్కరణలతో గనుల శాఖలో 262 శాతం వృద్ధి నమోదైందని వివరించారు.

**ఉచిత ఇసుక, అక్రమాలపై నిఘా**

గతంలో ఇసుక దోపిడీ వల్ల ప్రజలపై భారం పడిందని, దాన్ని అధిగమిస్తూ ప్రస్తుతం ఉచిత ఇసుక విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణాను అరికట్టేందుకు శాటిలైట్ పర్యవేక్షణ, డ్రోన్ సర్వేలు, జీఐఎస్ మ్యాపింగ్ వంటి సాంకేతికతను వాడుతున్నామన్నారు. అక్రమార్కులకు రూ.3,500 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చామని, సాంకేతికత బలోపేతం కోసం టెక్స్మిన్ ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు.

**భారీ పెట్టుబడులు, ఖనిజాల అన్వేషణ**

రాష్ట్ర ప్రభుత్వ పారదర్శక విధానాల వల్ల జేఎస్‌డబ్ల్యూ స్టీల్, వేదాంత, అంబుజా సిమెంట్స్ వంటి ప్రముఖ సంస్థలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. బీచ్ శాండ్ ఖనిజాల ద్వారా రూ.20,000 కోట్ల పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ త్వరలో వాణిజ్య ఉత్పత్తి దశకు చేరుకుంటుందని, చిత్తూరు జిల్లాలోని 17 బ్లాకుల్లో విలువైన ఖనిజాల అన్వేషణ వేగంగా జరుగుతోందని వివరించారు.

ఆదాయ వృద్ధి లక్ష్యాలు

గనుల శాఖ ఆదాయంలో 32 శాతం వృద్ధి సాధించిందని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,500 కోట్ల ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, జొన్నగిరిలో ఇప్పటివరకు 13 టన్నుల బంగారు నిల్వలు గుర్తించామని, రామగిరి, చిగురుగుంట, విశాఖ ప్రాంతాల్లోనూ అన్వేషణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎండీసీ ప్రతినిధి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆక్వా ఫీడ్ ధర కేజీకి రూ.4 తగ్గింపు

మొదటిపేజీ తరువాయి

లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగాన్ని పరిరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని తెలిపారు.

**సీఎం నిర్ణయాలపై రైతుల కృతజ్ఞతలు**

ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇవ్వడంపై రైతులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఫీడ్ ధరలు ఆరు సార్లు పెరిగినా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.5.80 తగ్గించిందని గుర్తుచేశారు. గోదావరి జిల్లాలకే పరిమితమైన ఆక్వా సాగును శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు తీరప్రాంతం పొడవునా విస్తరించేలా చేసిన ఘనత చంద్రబాబుదేనని రైతులు కొనియాడారు.

**సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు**

ఇటీవల కొందరు రైతుల ముసుగులో రాజకీయం చేశారని, ఆక్వా రైతులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని సీఎంకు వివరించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, పలువురు ఉన్నతాధికారులు, ఆక్వా రైతులు మరియు ఫీడ్ తయారీదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

మొదటిపేజీ తరువాయి

హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని

రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు.హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# అధికారికంగా ఏర్పడినసొసైటీల ఇసుక ర్యాంపుల నుండి మాత్రమే ఇసుక సరఫరా జరగాలి.

- ఇష్టానుసారంగా ఏర్పాటైన ఇసుక నిలువలపై కఠిన చర్యలుతీసుకోవా లని సంబంధిత అధికారులను ఆదేశించిన భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.

**జన సముద్రం న్యూస్ జూన్ 18బ్యూరోచీఫ్ ఉమ్మడిఖమ్మం జిల్లా**

అధికారికంగా సొసైటీ సభ్యులు నడుపుకునే ఇసుక ర్యాంపుల నుండి మాత్రమే ఇసుక సరఫరా కావాలే తప్ప మైనింగ్ అధికారులు మరియు సొసైటీ సభ్యులు అనుమతి లేకుండా గోదావరి ఇసుకను తరలించడం గాని, ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి, ఇసుక నిలువచేసు కొని అధిక ధరలకు అక్రమంగా ఇసుక విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సంబంధిత అధికారులను ఆదేశించారు.



గురువారం నాడుఉదయం సారపాక లోని తాళ్ల గొమ్మూరు గోదావరి పరిసరాలలోని ఇసుక నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇస్తూ సోంపల్లి అధికారిక ఇసుక ర్యాంపుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అలాగే అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించి నిలువ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. సొసైటీ సభ్యులు అధికారికంగా నిర్వహించే ఇసుక ర్యాంపుల నుండే ఇసుక సరఫరా కావాలని, అక్రమంగా ఇసుక తరలించకుండా గోదావరి ఇసుక ఉన్న ప్రదేశాలలో కంచెలు కానీ, కందకాలు కానీ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు తప్పనిసరిగా గోదావరి పరిసరాలలోని కరకట్ట ప్రదేశాలలో 24



గంటలు ఇసుక అక్రమంగా తరలించకుండా నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా సభ్యుల అనుమతి లేకుండా అనధికారికంగా ఇసుకను తరలించే వారి వాహనాలను సీజ్ చేసి ఇసుక సరఫరా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని అన్నారు. ఇకనుండి తప్పనిసరిగా ఏదో ఒక సమయంలో ఇసుక ర్యాంపులను తనిఖీ చేస్తూ ఉంటానని సబ్ కలెక్టర్ తెలిపారు. అధికారికంగా ఇసుక ర్యాంపులు నిర్వహించే సభ్యులు అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగా మీయొక్క ఇసుక ర్యాంపులను నిర్వహిస్తూ ప్రజల వద్ద అధిక ధరలు వసూలు చేయకుండా నిర్ణయమైన ధరలకు మాత్రమేఇసుక సరఫరా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. ఇసుక రాంపులను పరిశీలించినందుకు సబ్ కలెక్టర్ శ్రీ మృనాల్ శ్రేష్ట కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాల అధిక ఫీజులను నియంత్రించాలి...

- పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలి..
- సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.

**దామరచర్ల మండలం.జూన్ 18. (జనసముద్రం న్యూస్):**

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను



అరికట్టాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,మండల కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యకర్తల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు,ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా హక్కు చట్టం రాష్ట్రంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని విద్య వ్యాపారంగా మారిపోయిందని ఆరోపించారు,విద్యను సేవా భావంతో అనుమతి తీసుకున్న పాఠశాల,కళాశాల యాజమాన్యాలు వ్యాపార కేంద్రాలుగా మార్చారని పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందాలంటే లక్షల రూపాయలు చెల్లించి కుటుంబాలు అప్పుల కుప్పగా మారి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు,అలాగే గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు,ఏది ఏమైనా ప్రవేటు యాజమాన్యాలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను ప్రభుత్వం నియంత్రించి పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే విధంగా సాధారణ ఫీజులు ఉండే విధంగా చూడాలన్నారు,లేదంటే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను సమీకరించి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడుతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో దర్శనం వినయ్,పోలేపల్లి ధరన్ తేజ్,నాని,గౌతమ్,ప్రభు,కిరణ్,యశ్వంత్,సాయి

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి అధిక ఫీజులను అరికట్టాలి...

- సిపిఎం పార్టీ మండల నాయకులు..

**దామరచర్ల మండలం.జూన్ 18. (జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ప్రవేట్ పాఠశాలలలో అధిక ఫీజులను నియంత్రించాలని మెమోరాండం అందజేశారు,ఇట్టి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరంకి గాను పాఠశాలలు అన్నీ కూడా ప్రారంభమైన సందర్భంగా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో



అధిక ఫీజులను వసూలు చేస్తూ పాఠశాలలలో నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ అమ్ముకుంటూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని వెంటనే అధికార యంత్రాంగం అన్ని ప్రైవేటు పాఠశాలలలో పర్యవేక్షణ నిర్వహించి పాఠశాలల్లో ఉన్న నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు,మండలంలో ప్రతి సంవత్సరం ఒక నూతన ప్రైవేటు పాఠశాల ఏర్పాటు చేస్తున్న తరుణంలో వీటివలన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా నిర్వర్యం అయ్యే అవకాశం ఉంది కాబట్టి విద్యాధికారులు వెంటనే ప్రైవేటు పాఠశాలలపై ఉక్కు పాదం మోపి ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకొని నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని విద్యా హక్కు చట్టాన్ని అమలు అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా ప్రైవేటు పాఠశాలతో పాటు దీటుగా విద్యను అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరం దయానంద్,సుభాని,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- ప్రభుత్వం గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కట్టుబడి ఉంది: శీలం అనిల్ కుమార్
- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఏంపిడివో ఎన్ విజయ్ కుమార్

**ఎల్కతుర్తి, జూన్ 18(జనసముద్రం)**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని కాంగ్రెస్ నాయకులు శీలం అనిల్ కుమార్ అన్నారు. మండల



కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద రూ. 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న లబ్ధిదారులు బండారి లక్ష్మీ-రాజు, అల్లం శిరీష-రాజు గృహ ప్రవేశ కార్యక్రమాలను గురువారం ఎంపీడీవో విజయ్ కుమార్ ప్రారంభించారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శీలం అనిల్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పక్కా గృహాలు నిర్మించి అందించడం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన



లక్ష్యమని చెప్పారు.గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, పాక రమేష్, శనిగరపు వెంకటేష్-స్వరూప, యువ కాంగ్రెస్ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్, హౌసింగ్ ఏఈ ప్రవీణ్, నాగరాజు, కిరణ్, వీణవంక రమేష్ చారి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ, మలేరియా నియంత్రణ సాధ్యం: మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 18 మెట్ పల్లి మొహమ్మద్ అఫ్రోజ్:**

మండలంలో వెక్టర్ జనిత వ్యాధుల నివారణపై సమన్వయ సమావేశం నిర్వహణ.మెట్పల్లి మండలంలో డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి వెక్టర్ జనిత వ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీ రామకృష్ణ, ఎంపీఓ శ్రీ ప్రదీప్, సబ్ యూనిట్ అధికారి విలాయత్ బేగ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో



దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉన్న నిల్వ నీటి వనరులను గుర్తించి వెంటనే తొలగించాలని సూచించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

డా. అంజిత్ రెడ్డి మాట్లాడుతూ, డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర బాధితులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఎంపీడీఓ శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీఓ శ్రీ ప్రదీప్ గ్రామస్థాయిలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అనంతరం వెక్టర్ జనిత వ్యాధుల నివారణకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి మండలాన్ని వ్యాధి రహితంగా ఉంచేందుకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ఏకే కార్నర్ బిర్యానీ అండ్ కేఫ్ సెంటర్ ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతిని జూన్ 19**

కూకట్పల్లి శాంతినగర్లోని లడ్డూ స్వీట్ హౌస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏకే కార్నర్ బిర్యానీ అండ్ కేఫ్ సెంటర్ గురువారం నాడు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఏబీవీపీ కార్యకర్త ఆకాష్ ఆహ్వానం మేరకు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ఏకే కార్నర్ బిర్యానీ అండ్ కేఫ్ సెంటర్ను అధికారికంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆకాష్ మరియు వారి మిత్రబృంద రాజేశ్వరరావు కి స్వాగతం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు




నాణ్యమైన ఆహార పదార్థాలు, ఉత్తమ సేవలు అందిస్తూ ఈ సంస్థ మంచి గుర్తింపు పొందాలని అన్నారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొని ఏకే కార్నర్ బిర్యానీ అండ్ కేఫ్ సెంటర్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- హోంగార్డులను కూడా పోలీసులుగా గుర్తించాలి: దొడ్ల వెంకట్

**సదాశివపేట్ , జూన్ 18 (జనసముద్రం న్యూస్ )**

రాష్ట్రంలో హోంగార్డుల పట్ల ఉన్నతాధికారులు చిన్నచూపు చూడడం తగదని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్ అన్నారు. పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం హోంగార్డులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం, వారికి రావాల్సిన వివిధ అలవెన్సులు అందించకపోవడం, కనీసం పోలీసులుగా గుర్తించకపోవడం బాధాకరమన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

హోంగార్డులకు రావాల్సిన అలవెన్సులు, కారుణ్య నియామకాలు, ఇతర సంక్షేమ ప్రయోజనాలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాలకు బదిలీలు




చేయకుండా, వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

హోంగార్డులకు పదోన్నతులు కల్పించడంతో పాటు, కానిస్టేబుళ్లకు లభించే గౌరవ మర్యాదలు, సేవా ప్రయోజనాలు వారికి కూడా వర్తించేలా రాష్ట్ర డీజీపీ చర్యలు తీసుకోవాలని దొడ్ల వెంకట్ విజ్ఞప్తి చేశారు. హోంగార్డుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు పదోన్నతి.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 18.**

పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. పది సంవత్సరాలకు పైగా పినపాక మండలంలో సేవలందించిన ఆయన క్రమశిక్షణ, పనితీరు, ప్రజల పట్ల సానుకూల వైఖరితో మంచి అధికారిగా గుర్తింపు పొందారు. ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న సమయంలోనూ అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పరిపాలనా వ్యవహారాలను ముందుకు నడిపించారు. మండలశీలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషించారు. పదోన్నతి పొందిన శ్రీనివాసరావుకు సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు అభినందనలు



తెలియజేస్తూ ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు: వృద్ధాశ్రమం, అంధుల సంస్థలో అన్నదానం





**మల్కాజిగిరి18 జూన్ (జనసముద్రం న్యూస్):**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మల్కాజ్గిరి నియోజకవర్గం,

సంజయ్ నగర్ కాలనీలోని సెయింట్ ఆంథోనీస్ ఓల్డ్ ఏజ్ హోమ్ మరియు కృప కాంప్లెక్స్లోని తేజస్ బ్లైండ్ ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు భిక్షపతి, మల్లేశ్ యాదవ్, బాచి, శ్రీరాములు యాదవ్, సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, అంధులకు భోజనం అందజేసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిట్టు, నర్సింగరావు, లావణ్య, అంజలి, బార్ శ్రీను, దేవా, రవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్**

జూన్ 18 మంచిర్యాల జిల్లా మండల కేంద్రంలోని పోనకల్ గ్రామపంచాయతీ లోని కొత్త పుట్టిగూడ లో ఎమ్మెల్యే 20 లక్షల నిధులతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణం కొరకు మన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సర్పంచ్ జక్కు సుష్మా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందు నాయక్ టౌన్ ప్రెసిడెంట్ మంద రాజేష్ ఏఎంసీ చైర్మెన్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు ఇసాక్,ముజఫర్ మరియు సర్పంచ్ లు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి,





**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 18, 2026: మంచిర్యాల**

జిల్లా వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలోని అటవీ ప్రాంతంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మంచిర్యాల డి.సి.పి. ఎ. భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. ఆరే. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, తహసిల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్, భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. 2026 వనమహోత్సవంలో జిల్లాకు కేటాయించిన 41 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి, రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు,







**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 18, 2026:**

నీట్-2026 పరీక్ష పున: నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గతంలో జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ కారణంగా ప్రభుత్వం ఈనెల 21వ తేదీన నీట్ పరీక్షను తిరిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 1 వేయి 204 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజీవ్ నగర్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల-జూనియర్ కళాశాల, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నాపత్రాలకు తరలింపు, భద్రపరచడం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నీట్ పరీక్షను సురక్షితమైన, భద్రత చర్యల మధ్య పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత అలీ లతో కలిసి నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కిట్లు, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియామకం అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్న దృష్ట్యా పోలీస్ బందోబస్తు పెంచాలని తెలిపారు. పరీక్ష నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పరీక్ష కేంద్రం లోనికి మొబైల్, డిజిటల్ పరికరాలు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించ కూడదని, పరీక్ష జరుగు సమయంలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి. ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయంలో బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలి,



**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 18, 2026: మంచిర్యాల**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల రాజస్వ మండలాధికారి కార్యాలయం, బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సర్వీసుల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సర్వీసులను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 18, 2026:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనప తరగతి గదుల నిర్మాణ పనులు, వంటశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, నిత్యావసర సామాగ్రిని క్రమ పద్ధతిలో నిలువ చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ-ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అదనపు తరగతి గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణ పనులను బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, చైర్ పర్సన్ దావ స్వాతి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత 2.0 పథకంలో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించాలని తెలిపారు. ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. అనంతరం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిరుపేదల కొరకు చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉద్యోగుల నిరసన.



**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 18.**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1, స్టేజ్ -2 ల్లో కోల్ ప్లాంట్, యాష్ ప్లాంట్ల నిర్వహణ ను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించె ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ బి టి పి ఎస్ జేఏసీ నాయకులు జెన్కో డైరెక్టర్ థర్మల్ రాజశేఖర్ రెడ్డి ఎదుట నిరసన తెలిపారు.వై టి పి ఎస్ నిర్వహణ పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నాన్ని నిరసిస్తూ నినాదాలు రాసి ఉన్న ప్ల -కార్డులు ధరించారు. ఈ సందర్భంగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే జరిగే దుష్పరిణామాలను డైరెక్టర్ కు వివరించారు.అనంతరం జెన్కో ఆద్వర్యంలోనే పనులను నిర్వహించాలని వినతి పత్రం ఇచ్చారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ బి. రవిప్రసాద్, తెలంగాణ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు డి.మహేష్,కార్మిక సంఘం-1535 ప్రెసిడెంట్ వి. ప్రసాద్,కార్మిక సంఘం- 1104 ప్రధాన కార్యర్శి బి. సత్యనారాయణ,కార్మిక సంఘం -327 ప్రెసిడెంట్ బి.కృష్ణ, కెమిస్ట్రీ అసోసియేషన్ నాయకులు దయాకర్, తెలంగాణ డిప్లమ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు వి.అనిల్ బీసీ అసోసియేషన్ నాయకులు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.పి.జి. వినియోగదారులు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి,



**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 18, 2026: మంచిర్యాల**

జిల్లాలోని ఎల్.పి.జి. వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యక్ష లబ్ధి బదిలీ (ఐదీూ-్రూూనూూ) పథకం ద్వారా గ్యాస్ రాయితీని నిరంతరంగా పొందేందుకు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్.పి.జి. వినియోగదారుల బ్యాంకు ఖాతాలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో (్రవీజం) అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులు ఈ నెల 30వ తేదీ లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయని వినియోగదారులకు రాయితీ జమ కావడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఎల్.పి.జి. రీఫిల్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## రేషన్ కార్డుదారులు ఈ - కె వై సి పూర్తి చేయాలి

జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా ఈ - కెవైసి పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి రేషన్ కార్డులో ఉన్న సభ్యులందరూ ఈ - కెవైసి పూర్తి చేయడం తప్పనిసరి అని తెలిపారు. రేషన్ కార్డులో ఉన్న సభ్యుల పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీని నిరోధించడానికి, అర్హత కోల్పోయిన వారిని గుర్తించి రికార్డులను నవీకరించేందుకు ఈ - కెవైసి ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఈ - కెవైసి చేయించుకోని రేషన్ కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణాలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన వ-ూూ యంత్రం ద్వారా వెంటనే పూర్తి చేయించుకోవాలని తెలిపారు.

# విద్య అనే దీపం వెలిగితే, పేదరికం అనే చీకటి తొలగిపోతుంది







**•విద్యా దీపాలతో భవిష్యత్తుకు వెలుగులు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 18**

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని నిరుపేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ టు బిహెచ్కె సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రవేశాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఐదుగురు విద్యార్థులకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ది సిటీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, గౌతమీ ఉన్నత పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రవేశ పత్రాలను అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా తెలంగాణ టు బిహెచ్కె సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు సందీప్, కార్యదర్శి జంగిలి శివకుమార్, సభ్యుడు రాము మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, లబ్ధిదారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తున్నాం.. విమర్శలు ప్రజలు నమ్మరు

**•రెండేళ్ల పాలనలో కనిపిస్తున్న మార్పులే సమాధానమన్న కాంగ్రెస్ నాయకులు**

**•ముఖ్యమంత్రి, మంత్రులపై ఇష్టానుసార వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరిక**



**అశ్వారావుపేట, జూన్ 18 ( జనసముద్రం న్యూస్ ):**

అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజలకు కనిపించేలా అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం కూడా గెలవలేకపోయిన బీఆర్ఎస్ నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుపై పాలేరులో చేసిన వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.బంగారు తెలంగాణ పేరుతో పాలించిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల భారంలోకి నెట్టిందని, ఇప్పుడు అదే విషయాలను మరిచి విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. తెలంగాణ ఉద్యమం ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా నిరుద్యోగ యువతను, ప్రజలను నిరాశకు గురిచేసిన పాలన సాగిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల నుంచి పట్టణాల వరకు అమలు చేస్తోందని తెలిపారు.ప్రజలు మరోసారి అభివృద్ధి, సంక్షేమాన్ని విశ్వసిస్తారని, అధికార దాహంతో చేస్తున్న రాజకీయ విమర్శలకు తెలంగాణలో ఆదరణ ఉండదని అన్నారు. ఇందిరమ్మ గృహాల వంటి పథకాల ద్వారా పేద కుటుంబాలు సొంత ఇళ్లలో గౌరవప్రదంగా జీవించే అవకాశం పొందుతున్నాయని, ఈ మార్పులను ప్రజలే ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ముఖ్యమంత్రి, మంత్రులపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, దమ్మపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చీకటి శ్రీనివాసరావు, డీసీసీ అధికార ప్రతినిధి తుమ్మ రాంబాబు, డీసీసీ జనరల్ సెక్రటరీ కోలా లక్ష్మీనారాయణ.. జూపల్లి ప్రమోద్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం మర్చిపోయిన నగదు బ్యాగును తిరిగి అప్పగించిన మెడికల్ షాపు యజమాని



ప్రస్తుత సమాజంలో కూడా మానవత్వం,నిజాయితీ ఇంకా బతికే ఉన్నాయని నిరూపించారు సాయి సందీప్ వెటర్నరీ మెడికల్స్ యజమాని హరిబాబు. భద్రాచల పట్టణం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) ముందు చెప్పుల వ్యాపారం చేసుకునే ఒక వ్యక్తి మర్చిపోయిన నగదు బ్యాగును,తిరిగి అప్పగించి అందరి మన్ననలు పొందారు.

స్థానిక ఎస్బిఐ బ్యాంకు ముందు చెప్పులు అమ్ముకునే వ్యక్తి, నిన్న రాత్రి 7 గంటల సమయంలో తన సరుకును సర్దుకుని ఇంటికి వెళ్లే క్రమంలో,పొరపాటున నగదు ఉన్న బ్యాగును అక్కడే వదిలేశారు.రాత్రి 9 గంటల సమయంలో తన షాపు మూసి ఇంటికి వెళ్తున్న సాయి సందీప్ వెటర్నరీ మెడికల్స్ యజమాని హరిబాబు,ఆ బ్యాగును గమనించి దానిని జాగ్రత్తగా తన షాపులో భద్రపరిచారు.

అటువైపు,బ్యాగు గల్లంతయిందని గుర్తించిన చెప్పుల వ్యాపారి రాత్రి 12 గంటల తరువాత వచ్చి బ్యాగ్ లేక నిరాశతో వెనుదిరిగారు.ఈరోజు ఉదయం తన బాధను తోటి వ్యాపారులకు చెప్పుకుంటుండగా, విషయాన్ని తెలుసుకున్న హరిబాబు,సదరు వ్యక్తిని పిలిపించి,ఆ బ్యాగును వ్యాపారుల సమక్షంలో తిరిగి అప్పగించారు.ఆ బ్యాగులో తన పిల్లల స్కూలు ఫీజులు,పుస్తకాల కోసం దాచుకున్న సుమారు 35 వేల రూపాయలు యధాతథంగా ఉండటంతో సదరు వ్యాపారి నిరాశ తో ఉదయం నుండి ఏమి తినలేదు అని హరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎవరూ చూడని సమయంలో,ఆ నగదును తన సొంతం చేసుకోవాలనే ఆలోచన ఏమాత్రం లేకుండా,బ్యాగ్ యజమాని ని వెతికి మరీ అందించిన హరిబాబు నిజాయితీని స్థానిక వ్యాపారులందరూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ పాల్గొని,హరిబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి ఆదర్శవంతమైన వ్యక్తులు ఉండటం మన ప్రాంతానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం వల్ల మాలలకు తీవ్ర అన్యాయం -- మంత్రి దామోదర రాజనర్సింహాకు వినతిపత్రం అందజేసిన

**•మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య**



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అనంతరం మాల, మాల ఉపకులాలకు జరుగుతున్న తీవ్ర అన్యాయాలపై తెలంగాణ మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గారిని బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత మాల, మాల ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణమైన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ముఖ్యంగా ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం కారణంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మాల వర్గాలకు అవకాశాలు గణనీయంగా తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు.అనేక ప్రభుత్వ నియామకాల్లో మాల వర్గాలకు ఒక్క పోస్టు కూడా కేటాయించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీనివల్ల రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల సూత్రం దెబ్బతింటోందని తెలిపారు. అలాగే ఉన్నత విద్యలో ప్రవేశాలు, రిజర్వేషన్ అవకాశాలు తగ్గిపోవడం వల్ల మాల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని వివరించారు.సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన మాల, మాల ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ మరియు ప్రస్తుత రోస్టర్ విధానం మరింత నష్టాన్ని కలిగిస్తోందని పేర్కొంటూ, ఈ విధానాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. మాల సమాజానికి జనాభా నిష్పత్తి ఆధారంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.మాల సమాజానికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉద్యోగాలు, విద్య, సంక్షేమ పథకాలలో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య, జేఏసీ కోఆర్డినేటర్ అవుల సుధీర్ బాలనాథం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వాంకుడోత్ సారయ్య కౌసల్య బుజ్జి కుమార్తె దీపిక అల్లుడు ఆంజనేయులు వివాహ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు

**•లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ దంపతులు.**





ములుగు జిల్లా వెంకటాపూర్ మండల్ మల్లయ్యపల్లి గ్రామంలో ఈరోజు కళ్యాణ వేదిక కుందూరుపల్లి భూపాల్ పల్లి జయశంకర్ జిల్లా ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం నిర్వహిస్తున్న శ్రీ. శే. వాంకుడోత్ సారయ్య కౌసల్య, బుజ్జి, కుమార్తె వాంకుడోత్ దీపిక, బానోత్ మోతిలాల్ సీతాబాయి, కుమారుడు ఆంజనేయులు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు బంధుమిత్రులు లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, సెహ్వాగ్, శంకర్పల్లి సర్పంచ్ కిషన్ నాయక్, పోరిక సరోజన బలరాం నాయక్, కృష్ణవేణి విటల్ కుమార్, కేతావత్ కమల మధు నాయక్, అరుణతులసిరామ్, నీల అశోక్, శ్రీరామ్, వనిత రాజు నాయక్, సిద్ధూ, సహస్ర, కల్పన రాజ్ కుమార్, బాలు నాయక్, శ్రీ. శ్రే.రాజు నాయక్, కిషన్ నాయక్ , సత్తి నాయక్, రాజు నాయక్, జుమ్మలాల్, శంకర్ నాయక్, అరుణ సమ్మయ్యనాయక్, అజంత సర్దార్ సింగ్, చిన్ని శోభన్ బాబు, వినోది బాయి, వాంకుడోత్ మమత విజయ్, స్వర్ణ వినోద్, సర్పంచ్ గణేష్ నాయక్, చిన్ని రాజు నాయక్, జగ్రామ్ నాయక్, దేవేందర్, అనిల్, భాస్కర్, జోగానంద్, వినోద్, వినోద, దేవేందర్, శివ, శ్రీను, రఘు, సవిత, శ్రావ్య, గోపాల్, శ్రీకాంత్, సమ్మయ్య, రమేష్, రవి, పులి, వినోద్, అరుణ, శ్రీనివాస్, దేవేందర్, కిషన్, కుమార్, అనిల్,మొదలైన ముఖ్య నాయకులు బంధుమిత్రులు పాల్గొని దీపిక ఆంజనేయులు నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది

# నేను మాదిగగా పుట్టడమే

## నా తప్ప నా చావు కు కారణం కృష్ణలంక సీఐ నాగరాజు - క్రాంతి కుమార్ ఆవేదన

**•గత 3 - నెలల నుండి నన్ను వేటాడి వెంటాడి కొడుతూనే ఉన్నాడు!**

**•క్రాంతి కుమార్ ఆత్మహత్యపై సిబిఐ విచారణ జరిపించాలి!**

**•మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**

నేను మాదిగగా పుట్టడమే నా తప్పా క్రాంతి ఆవేదనకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు కుమారుడు క్రాంతి కృష్ణ లంక సీఐ నాగరాజు గత మూడు నెలలుగా చేసిన వేధింపులను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమైన ఘటన.

పార్టీ కోసం కష్టపడిన నాయకుడి కుటుంబానికి నేడు మిగిలింది కన్నీరు,వేదనేనా ?

ఒక యువకుడు నేను మాదిగగా పుట్టడమే నా తప్పా ?

అని ప్రశ్నిస్తూ ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని కలచివేస్తోంది అని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు.


ప్రజాస్వామ్యంలో ఒక పౌరుడు, ఒక మాదిగ యువకుడు న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం అని

ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి,సిబిఐ పూర్తి స్థాయి విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోని క్రాంతి కుమార్ మరణానికి కారణమైన పరిస్థితులను వెలికితీసి కుటుంబానికి న్యాయం చేయాలి అని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా డిమాండ్ చేశారు !

పార్టీ గెలుపుకోసం కష్టపడ్డ మాదిగ నాయకుడి కి కొడుకు మృతి నా అధికారానికి వచ్చిన తర్వాత ఈ మంచి కూటమి ప్రభుత్వం ఇచ్చిన బహుమానం?

అని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా







## వీరమాచినేని సునీల్ ఆధ్వర్యంలో 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**జన సముద్రం న్యూస్ జూన్ 18 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**





దుమ్ముగూడెం మండలం, నరసాపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి సమక్షంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం హరిబాబుల సమక్షంలో సిపిఐ పార్టీ నాయకులు వీరమాచినేని సునీల్ ఆధ్వర్యంలో 300 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమపథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వీరమాచినేని తెలిపారు.

పార్టీలో చేరినప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగాపాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైంజ్ సిబ్బంది మెరుపు దాడి.

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.18.**





గుడివాడ ఎక్సైజ్ సిఐ మరియు సిబ్బంది నిర్వహించినఒక ప్రత్యేక డ్రైవ్ను వివరిస్తుంది. చౌటుపల్లి గ్రామంలో వెలగపూడి చిన్నారావు అనే వ్యక్తి నుంచి8 మద్యం బాటిళ్లనుఅధికారులు స్వాధీనం చేసుకున్నారు . మోటూరు గ్రామంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న కోరగంటి లోకేశ్వరరావు నుంచిఅదనంగా 90 మిల్లీలీటర్ల మద్యం సీసాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## ఉదయం 7 నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**దొనకొండ జూన్ 18 జన సముద్రం :**



మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 19 - 6 - 2026 శుక్రవారం దొనకొండ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లుగా దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## కృష్ణవేణి కాలేజీ విజయ దుందుభి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 18;**




నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మాచర్ల పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న కృష్ణవేణి జూనియర్ కాలేజ్..

జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నందు 470 కి 464 మార్కులతో తాడిపత్రి. శ్రీవల్లి పట్టణ ప్రథమ స్థానాన్ని మరియు 470 కి 462 మార్కులతో పందిరి రమ్య, మంచాల సోఫియా సుశన్న పట్టణ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. సిఈసి గ్రూప్ నందు 500 కి 484 మార్కులు షేక్ షబీనా, షేక్ జాస్మిన్ పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బైపీసీ గ్రూప్ నందు 455 కి 423 మార్కులతో షేక్ ఫాతిమా కళాశాల ప్రథమ స్థానానికి కైవసం చేసుకుంది.


ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో షేక్ సఫియా 1000 మార్కులకు 983 మార్కులతో కళాశాల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది.

మాచర్ల పట్టణంలో నాడు నేడు ఎప్పుడైనా ఉత్తమ ఫలితాలకు ఉన్నత విలువలకు పేరుగొన్న అగ్రగామి విద్యాసంస్థ కృష్ణవేణి జూనియర్ కాలేజ్ లో ఉన్నత మార్కులు సాధించినటువంటి విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, డైరెక్టర్ మరియు ఉపాధ్యాయ బృందం సత్కరించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**జనసముద్రంన్యూస్, మాచర్ల జూన్ 18;**

జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవంను జయప్రదం చేయాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు పిలుపునిచ్చారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఉదయం 6 గంటలకు మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో మిట్టి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నదని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా కమిషనర్ వేణు బాబు పిలుపునిచ్చారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మీటింగ్ గోవిందరెడ్డి మాట్లాడుతూ పూజలు ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో పూజ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు లెక్క సూచితో జూన్ ఏడో తారీఖు నుండి 21 తేదీ వరకు నిర్విఘ్నంగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.




# భయపెట్టే పనిలో జాక్వెలిన్?

ఈ మధ్య కాలంలో సరైన స్క్రిప్ట్ దొరికితే.. హారర్ చిత్రాలతో సినీప్రియుల్ని భయపెట్టడానికే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు మన సినీతారలు. ఇప్పుడీ నేపథ్యంలోనే అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కూడా ఆ బాటలోకే అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు నటన.. మరోవైపు ప్రత్యేక పాటలతో కుర్రకారుని ఉర్రూతలూగించే ఈ తార.. తన తొలి పూర్తి స్థాయి హారర్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. "చాలా రోజులుగా హారర్ కథ కోసం ఎదురుచూస్తోంది జాక్వెలిన్. ఇప్పుడు రాబోయే చిత్రం హారర్, భావోద్వేగం, సంగీతం లాంటి అంశాల కలబోతగా ఉంటుంది. ఇంకా పేరు పెట్టని ఈ ప్రాజెక్ట్‌లో ఆమె సరసన నటించడానికి ఇద్దరు హీరోలను ఖరారు చేశారు. నాట్ అవుట్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే అవకాశం ఉంద"ని జాక్వెలిన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# థియేటర్లలో పెద్ది..రీలోడెడ్ వర్షన్

## మరో ఆరు నిముషాల అదనపు దృశ్యాలు జోడింపు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.






## అనిల్ రావిపూడి మరో మల్టీస్టారర్ ప్రాజెక్ట్

## వెంకటేశ్, కళ్యాణ్ రామ్ మూవీకి శ్రీకారం

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి తెరలేచింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి క్లాప్ కొట్టారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# దెబ్బలు తగిలాయి.. రక్తం కారింది: సమంత




సమంత ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ ఫ్యామిలీ యాక్షన్-కామెడీ డ్రామా చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చెన్నైలో నిర్వహించిన ప్రీ-రిలీజ్ వేడుకలో సమంత మాట్లాడుతూ.. ఇందులో తాను చేసిన యాక్షన్ సీక్వెన్స్‌ల గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

స్టంట్స్ సహజంగా ఉండడం కోసం తాను పడిన కష్టాన్ని సమంత వివరించారు. "ఇందులో ఎలాంటి స్లో-మోషన్ సీక్వెన్స్‌లు, గాల్లో ఎగిరే షాట్లు, అనవసరపు బిల్డప్‌లు ఉండవు. ప్రతిదీ చాలా సహజంగా ఉంటుంది. సినిమాలో చూపించిన యాక్షన్ సన్నివేశాలన్నీ నిజమైనవి. వాటిలో నటిస్తున్నప్పుడు నాకు చాలా దెబ్బలు తగిలాయి. రక్తం కూడా వచ్చింది. ఎంత కష్టమైన సన్నివేశాల్లో అయినా డూప్ ఉపయోగించలేదు. అందుకే చాలా సహజంగా వచ్చాయి. కచ్చితంగా అందరికీ నచ్చుతాయి" అని ధీమా వ్యక్తంచేశారు. తనకు డ్యాన్స్ కంటే యాక్షన్ సన్నివేశాల్లో నటించడమంటేనే ఇష్టమని తెలిపారు. తన సొంత బ్యానర్‌పై ఈ సినిమాను సమంత నిర్మించారు. U/A సర్టిఫికెట్ పొందిన ఈ చిత్రం మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకురానుంది.

### విజయ్ విజయం.. అకస్మాత్తుగా రాలేదు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను మర్యాదపూర్వకంగా కలవడం గురించి సమంత మాట్లాడారు. "నేను ఇప్పటివరకూ ఎవరిని కలిసినా అంత ఉత్సాహంగా, ఆసక్తిగా ఎదురుచూడలేదు. ఆయనను కలవడం కోసం చాలా ఆత్రుతగా ఎదురుచూశా. ఆయన చాలా స్పెషల్. అనుకున్నది చేస్తారని నాకు ముందే తెలుసు. సినిమా సెట్‌లో ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ తన లక్ష్యం గురించే ఆలోచించేవారు. దానిపైనే దృష్టిపెట్టారు. ఆయన విజయం అకస్మాత్తుగా వచ్చింది కదా. ఎన్నో ఏళ్ల కష్టమది" అని చెప్పారు. సమంత, విజయ్ కలిసి మూడు సినిమాల్లో నటించిన విషయం తెలిసిందే.

## పంద్రాగస్ట్‌కు విడుదల కానున్న బట్వారా 1947




బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## ఇండియా స్టోరీ పోస్టర్ విడుదల

బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ / స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,జూన్ 19,2026

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవం

## నేడే మాచర్లలో భారీ బహిరంగ సభ – తరలిరండి : యాగంటి మల్లికార్జున రావు




జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 18

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ది.19-06-2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు మాచర్ల పట్టణం శ్రీనివాస మహల్ సెంటర్ వద్ద మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు తెలిపారు.

ఈ సందర్భంగా గురువారం మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో విస్తృతంగా పర్యటించిన యాగంటి మల్లికార్జున రావు , ప్రజలను, కార్యకర్తలను, అభిమానులను కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆత్మీయంగా ఆహ్వానించారు.

2019–2024 మధ్య వైసీపీ చేసిన అరాచకం, విధ్వంసం నుండి రాష్ట్రాన్ని కాపాడి, చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చి నేటికి రెండేళ్లు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, సంక్షేమం – అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ లిమంచి ప్రభుత్వంలి అని ప్రజల చేత అనిపించుకున్నాం అని వెల్లడించారు..

# ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో కృషి-:జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




నెల్లూరు, జూన్ 18: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో కృషిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.

గురువారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్ కుమార్,లతో కలిసి ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల గ్రీవెన్స్, ను కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను ఓపికగా ఆలకించిన కలెక్టర్, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

అలాగే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్ లో అందిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, డిసిఓ గుర్రప్ప, డిటిసి చందర్, డీఎంఅండ్ హెచ్ఓ సుజాత, ఉద్యాన శాఖ డిడి సుబ్బారెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం షమీమ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గుర్రాజుపాలెంలో బుచ్చమ్మ విగ్రహ ఆవిష్కరణ చేసిన వసంత కృష్ణ ప్రసాదు




- నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.
- మేరుగు నాని కుటుంబానికి పరామర్శ.

జి.కొండూరు, జూన్ 18:
జనసముద్రం న్యూస్ ప్రతినిధిప్రతినిధి:(జి అశోక్)

జి.కొండూరు మండలం గుర్రాజుపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు మేరుగు నాని మాతృమూర్తి బుచ్చమ్మ పెద్దకర్మ కార్యక్రమం గురువారం గ్రామంలో జరిగింది.

ఇటీవల మరణించిన బుచ్చమ్మ పెద్దకర్మకు మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ హాజరయ్యారు.

గుర్రాజుపాలెంలో మేరుగు నాని గారి నివాసం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కీ.శే. బుచ్చమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

అనంతరం మేరుగు నాని, ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల సంఘం గణన ఫారం ఓటర్లకు అందజేసిన వైయస్ఆర్ సీపీ నాయకులు తోట తిరుపతి రావు .



మైలవరం, జూన్ 18: జన సముద్రం న్యూస్ ప్రతినిధి:( జి అశోక్)

వెల్వడం గ్రామంలో జరుగుతున్న (ఎస్ ఐ ఆర్) ప్రోగ్రామ్ లో పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ నాయకులు తోట తిరుపతి రావు .ఈ ప్రోగ్రామ్ 60 వ బూత్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం గణన ఫారం బూత్ లెవెల్ అధికారులతో కలిసి అందజేయడం జరిగింది.

(ఎస్ ఐ ఆర్) ప్రోగ్రాంలో భాగంగా ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, అడ్రస్ మార్పులు వంటి అంశాలపై బీఎల్ఓతో కలిసి పరిశీలించారు. వెల్వడం గ్రామ పరిధిలో 100 శాతం స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని బీఎల్ఓను తోట తిరుపతి రావు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని బీఎల్ఓలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. వేమిరెడ్డి పుల్లారెడ్డి, బెల్లంకొండ జమాలయ్య, బెల్లంకొండ నాగేశ్వరరావు,వేముల వెంకటేశ్వర రావు,వేముల గంగరాజుబి (బి ఎల్ ఏ)మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు..

# నీటి గొడవల్లో చెలరేగిన హింస.... పొలం వద్ద రైతుల దాడులు, తీవ్ర ఉద్రిక్తత

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 19




మంత్రాలయం నియోజకవర్గంలోనీ పెద్దకడుబుర్ మండల కేంద్రంలో సోమవారం కురిసిన వర్షాల వల్ల ఒకపోలం నుంచి మరియొక పొలాలు మీదుగా నీరుపారుదల సాధారణంగా గుంతలు,నాలవలు ద్వారా పారుదల ఉంటుంది.

ఈ నీరు పారుదల విషయంలో సర్వే నంబర్:634బి కోరి మునెప్ప నా/శీ అయ్యప్ప అనే రైతు పొలం నుండి నరసన్న నా/శీ రంగయ్య పొలం మీదుగా గత 30 సంవత్సరాలుగా సాధారణంగా వర్షపు నీరు పారుదల వారి పొలాలు మీదుగా పారుతూ ఉన్నాయి...?

అసలు సమస్య ఏమిటి పాత దారిలో మీరు పారుదల జరగకపోకుండా అడ్డుకట్టలు వేయడం జరిగింది. బాధితులు ఈ బాధితులు ఈ అడ్డుకట్లను తొలగించడానికి వెళ్లడంతో నరసన్న నా/శీ రంగయ్య పొలం మీదుగా నీటిపారుదలను నిలిపివేయడంతో చిన్నపాటి ఘర్షణ మొదలైంది..

ఈ ఘటనపై ఇరువర్గాల రైతులు,ఇరుగు, పోరుగు పొలాల వారు సాయంత్రం పూట మాట్లాడుకుందాం, సమస్యను పరిష్కరించుకుందాం అని మాట్లాడుకునే సమయంలో నరసన్న అక్క కొడుకు భీమేష్ ఎరిగేరివాసి మద్యం తాగివచ్చి చిన్నపాటి వివాదాన్ని కాస్త పెద్ద గొడవలాగా చేసి ఒకరి పొలంలోకి మరొకరునీటినిపోనీయకుండా అడ్డుకోవడంతోపాటు ఇరువర్గాల రైతులు పరస్పరం కర్రలతో రక్తపు దాడులకు దిగారు. ఈ ఘటనలో ముగ్గురు రైతులకు తీవ్ర గాయాలయ్యాయి..

ఈ దాడి ఘటనలో నరసన్న S/o రంగయ్య వర్గం వాళ్లు కోరి మునెప్ప S/o అయ్యప్ప, కోరి ఆల్లప్ప ,కోరినాగరాజువర్గంవారీని తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన కోరి మునెప్ప కుటుంబీకులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు..

కోరి అల్లప్ప, కోరి నాగరాజు లకు మూకీ గాయాలయి ప్రస్తుతం వీరు క్షేమంగానే ఉన్నారు.. కానీ కోరి మునెప్ప తలకు తలకు తీవ్రంగా గాయపరిచారు. పరిస్థితి విషమంగానే ఉంది అని కుటుంబీకులు సమాచారం అందించారు..

కోరి మునెప్ప కుటుంబీకుల ఈ సమాచారంను పోలీస్ వ్యవస్థ వారికి తెలిపిన కూడా వారు స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది.

ఈ ఘర్షణకు ముఖ్య కారకుడైన భీమేష్ (ఎరిగేరివాసి) , నరసన్న, వీర నాగుడు, నాగన్న లపై కేసులు నమోదు చేసి చర్యలు తగు తీసుకోవాలి. గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలి అని అంటే ఇప్పటికైనా ఈ ఘటనపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఐన పోలీస్ అధికారులు స్పందించి తక్షణమే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గాయపడిన కోరి మునెప్ప కుటుంబీకులు కోరుతున్నారు.

# బీసీల వాస్తవ పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం



- డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా
- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా
- బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి వినతిపత్రాల స్వీకరణ




నెల్లూరు, జూన్ 18: జన సముద్రం జిల్లా ప్రతినిధి

బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేపట్టి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తోందని ఆ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా గురువారం నెల్లూరులో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి వివిధ శాఖల అధికారుల నుంచి జిల్లాలోని బీసీ జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. బీసీలకు సంబంధించిన గణాంకాలు, రికార్డులు, ఇతర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి కమిషన్‌కు అందజేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులతో సమావేశమైన రాజీవ్ రంజన్ మిశ్రా వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు వివిధ అంశాలపై వినతిపత్రాలను కమిషన్ చైర్మన్‌కు అందజేశారు.

గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుంచి అందుతున్న సూచనలు, వినతులను పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, కమిషనర్ నందన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డీపీవో వసుమతి, డీఈవో ఆర్. బాలాజీ రావు, జిల్లాస్థాయి అధికారులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేపట్టి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తోందని ఆ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా గురువారం నెల్లూరులో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి వివిధ శాఖల అధికారుల నుంచి జిల్లాలోని బీసీ జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. బీసీలకు సంబంధించిన గణాంకాలు, రికార్డులు, ఇతర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి కమిషన్‌కు అందజేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులతో సమావేశమైన రాజీవ్ రంజన్ మిశ్రా వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు వివిధ అంశాలపై వినతిపత్రాలను కమిషన్ చైర్మన్‌కు అందజేశారు.

గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుంచి అందుతున్న సూచనలు, వినతులను పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, కమిషనర్ నందన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డీపీవో వసుమతి, డీఈవో ఆర్. బాలాజీ రావు, జిల్లాస్థాయి అధికారులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమా లో కూటమిప్రభుత్వం పెద్ద పీట.




నెల్లూరు, జూన్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

అభివృద్ధి ప్రజల సంక్షేమం లో కూటమి ప్రభుత్వంనమ్మకంఏర్పాదిందనిఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా “2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం“ పేరిట రాష్ట్రవ్యాప్తంగా ప్రగతి నివేదన సదస్సులు మరియు విజయోత్సవాలుఘనంగా నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా గూడూరు నియోజకవర్గంలోని పివి అర్ కళ్యాణమండపం నిర్వహించిన “రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం“ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డా. పనబాక లక్ష్మి నియోజకవర్గం పరిశీలకులు లక్ష్మి గూడూరు ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి పా శిం. సునీల్ కుమార్ మాట్లాడు తు

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అలాగే పంచాయతి రాజ్ శాఖ ద్వారా నియోజకవర్గం లో 43,కోట్ల రూపాయలు పనులు చేపట్టామని. ఇరిగేష్న్ డిపార్ట్మెంట్ ద్వారా 117పనులను చేపట్టామని అలాగే ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా 35కోట్ల 72లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని. అలాగే అర్ &బి శాఖ ద్వారా 27కోట్ల 76లక్షలరూపాయలు అభివృద్ధి పనులు చేపట్టాన్నారు. గూడూరు పట్టణం లో సెంటర్ లైటింగ్ 8కోట్ల 85లక్ష ల రూపాయలు ఖర్చు చేసి మన్నారు. క్రిస్ సిటీ ప్రాజెక్టు 1100కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సాగరమాల. రోడ్డు లకు 1356కోట్ల, దుగరాజపట్టణం పోర్ట్ కు 3500కోట్ల, సి ఎం. అర్. ఫ్ కు 5కోట్ల పైగా పేదలకు వై ద్య సహాయందించమని అన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గం లో దాదాపు గా ఈ రెండు సంవత్సరం కాలంలో 6765కోట్ల రూపాయలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం లాని కూటమి ప్రభుత్వం చేపట్టిదాన్నారు ఎమ్మెల్యే పా శిం సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి తిరుపతి పార్లమెంటు సెక్రెటరీ ముని రామయ్య , రేవతి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

2ఏళ్లనమ్మకం భివృద్ధిబిసంక్షేమం.

# ప్రసన్న మతిభ్రమించి, మదమెక్కి మాట్లాడుతున్నాడు

- అవును నేను సోమిరెడ్డి ప్రశాంతి రెడ్డినే.
- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పెళ్లి చేసుకుని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అయ్యాను.
- నీ భార్య నిన్ను పెళ్లి చేసుకున్నాక నల్లపురెడ్డి గీతా అయింది వెళ్లి నీ భార్యని అడుగు.
- కోవూరులో ప్రజలు నిన్ను తరిమికొట్టారు తిరిగి మహిళలందరూ నిన్ను తరిమికొడతారు.
- దీనికి ప్రజలతోపాటు వరుణుడు సాక్ష్యమే.
- నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఫైర్.



**నెల్లూరు, జూన్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మతిభ్రమించి మదమెక్కి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరులో కూటమి రెండేళ్ల అభివృద్ధి విజయోత్సవ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర అబ్దుల్ అజీజ్ పలువురు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ఈ రెండేళ్లలో చేసింది అన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతలు మహిళలపై ఇష్టం వచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. హోం మంత్రి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేశాడని దానిని తమ ఖండించామన్నారు. అదేవిధంగా ఎకోవూరు నియోజకవర్గంలో కూడా ఓ వ్యక్తి ఉన్నాడని అతని ప్రసన్నకుమార్ రెడ్డి అని, విలేకరుల సమావేశం నిర్వహించి సోమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, వ్యంగ్యంగా మాట్లాడటం జరిగిందని, నా వ్యక్తిగత జీవితం గురించి ముందుగానే ప్రజలకు చెప్పి రాజకీయాలకు వచ్చాను అన్నారు. రాజకీయాలకు వచ్చిన రోజే తనపై విమర్శలు చేశాడని ఇలాంటి వ్యక్తిని ప్రజలు తరిమికొట్టి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించారన్నారు. కానీ బుద్ధి మారలేదని, వైసిపి నుండి నాయకులు టిడిపిలోకి వస్తుంటే జీర్ణించుకోలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులకు మహిళలందరూ బుద్ధి చెప్పాలన్నారు. ప్రస్తుతం ఉన్న వారు సైతం ఆయనకు ఫోన్ పేలు చేయలేకపోతున్నామని, పార్టీలోకి వస్తున్నామంటున్నారు. ఇలాంటి మహిళను విమర్శించే వ్యక్తికి కోవూరు ప్రజలు తిరిగి బుద్ధి చెప్పాలన్నారు. ఇలాంటి వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు వచ్చిన వరుణదేవుడు ప్రజలు దీనికి సాక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# 28న పల్స్ పోలియోను విజయవంతం చేయాలి






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 18:**

28-06-2026 ఆదివారం రోజున జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒంటిమిట్ట ప్రాథమిక వైద్యశాల డాక్టర్లు భావన అరుణ జ్యోతి ఆశ అంగన్వాడి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

పల్స్ పోలియో బూతులో నియమించబడిన ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు,అంగన్వాడి సిబ్బందికి ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ భావన,డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో గురువారం శిక్షణా కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధి గా ఎంఈఓ 1 వీర శేఖర్ గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటసుబ్బమ్మ,హెల్త్ సూపర్వైజర్లు సుజాత,భాస్కర్ రెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ సుగుణ,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది.

# మృతి చెందిన ఉపాధి కూలీల ఇన్సూరెన్స్ చెలించడం లో అవక తవకలు




**మొగల్తూరు జూన్ 18 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నా తల్లి, గుబ్బల గంగాదేవి, నా తండ్రి గుబ్బల మాణిక్యాలరావు ఉపాధి హామీ పథకంలో కూలి పనులకు వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు వాహన ప్రమాదంలో మృతి చెందగా మొగల్తూరు స్టేట్ బ్యాంకు కార్యాలయం నుండి నాకు రావలసిన ఇన్సూరెన్స్ నగదు ఇప్పించుటలో అధికారులు ఇబ్బందులు కలిగిస్తున్నారని మొగల్తూరు గ్రామం నక్కవారి పాలెం గ్రామానికి చెందిన గుబ్బల మల్లికార్జునరావు ఆరోపించారు. గురువారం బ్యాంకు కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ ఆవేదనను వెల్లడించారు. బ్యాంకు నుండి ఇన్సూరెన్స్ నగదు ఇప్పించడంలో అధికారులతో పాటు డ్వాక్రా గ్రూపు సభ్యులు కలిసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. నా తల్లి తండ్రి వాహన ప్రమాదంలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తూ మృతి చెందగా ప్రస్తుతం ఇన్సూరెన్స్ నగదు తనకు అందజేయడంలో అధికారులు డ్వాక్రా గ్రూప్ సభ్యులు నన్ను ఇబ్బందులు పెడుతున్నారని మల్లికార్జునరావు తెలిపారు. ఇన్సూరెన్స్ నగదు చెల్లించడంలో నామిని పేరు లేదని చెబుతున్న వారే చనిపోయిన నా తల్లి డ్వాక్రా సొమ్ము నువ్వే కట్టాలంటూ నాపై ఒత్తిడి తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తాను ఈ సమస్యపై స్టేట్ బ్యాంక్ ఉన్నత అధికారులకు మరియు వెలుగు కార్యాలయ అధికారి దృష్టికి జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# జాతీయ రహదారిపై అక్రమ డీజిల్ అమ్మకాలు పట్టించుకోని అధికారులు







**మొగల్తూరు జూన్ 18**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామ పరిధిలోని 216 జాతీయ రహదారిపై ట్యాంకర్ వాహనాన్ని నిలిపి అక్రమంగా డీజిల్ విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్తట జాతీయ రహదారి పక్కనే ట్యాంకర్‌ను నిలిపి కొంతకాలంగా డీజిల్ విక్రయాలు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ డీజిల్ విక్రయాల వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడమే కాకుండా, అగ్ని ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇంధన విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, సివిల్ సప్లైస్, పోలీసు శాఖ అధికారులు స్పందించి అక్రమ డీజిల్ విక్రయాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారిపై జరుగుతున్న ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టి ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతులు తప్పనిసరిగా నానో యూరియా వాడాలి

## - శ్రీమతి కె.శశికళ, సహాయ వ్యవసాయ సంచాలకులు

**విస్సన్నపేట డివిజన్. రెడ్డిగూడెం,**
**జూన్ 18: జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఈరోజు ది.18/06/2026 వ తేదీన రైతు సేవా కేంద్రం, రెడ్డిగూడెం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఏ.డి.ఏ. శశికళ మాట్లాడుతూ

నానో యూరియా అనేది మొక్కలకు నత్రజనిని (నైట్రోజన్) అందించే నానోటెక్నాలజీ ఆధారిత ద్రవ రూప ఎరువని, 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్, 45 కిలోల బరువున్న ఒక బస్తా సాధారణ యూరియాకుసమానంగాపనిచేస్తుందని తెలియజేస్తూ అలాగే నానో యూరియా సమర్థవంతమైన పని చేస్తుందని ఆకుల రంధ్రాల ద్వారా మొక్కల్లోకి సులభంగా ఇంకిపోయి, నేరుగా పోషకాలను అందిస్తుందని పంటల పెరుగుదలను మెరుగుపరుస్తుంది మరియు నాణ్యమైన దిగుబడిని ఇస్తుందని తెలిపారు.





నేల, నీరు కలుషితం కాకుండా నివారిస్తుంది. సాధారణ యూరియాతో పోలిస్తే దీనివల్ల పర్యావరణానికి జరిగే నష్టం చాలా తక్కువ. బరువైన యూరియా బస్తాలను మోసే అవసరం లేకుండా, చిన్నసీసాలను సులభంగా ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. అలాగే ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి షేక్. టిప్పుసుల్తాన్ మాట్లాడుతూ ఏపీ ఎ ఐ ఎం ఎస్ 2.0 యాప్ ద్వారా రైతులు పంట నమోదు, పంటల యాజమాన్యం, తెగుళ్ల నివారణ, ప్రభుత్వ పథకాలు, పంట నష్టం అంచనా, ముఖ్యంగా యూరియా మరియు డి.ఏ.పి. కొనుగోలు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. ఎమ్.బిజిలి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారుల నిర్లక్షమే కార్పొరేటు ప్రైవేట్ పాఠశాల పుస్తకాల అమ్మకాలకు అధిక ఫీజులు వసూళ్లకు కారణం.

- బుక్స్, యూనిఫార్మ్స్ వ్యాపార కేంద్రంగా విద్యాసంస్థలు
- గుర్తింపు లేకుండాకాలేజీ నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.
- విద్యాశాఖ అధికారులకు సవాళ్లు చేస్తున్న మైలవరం ప్రైవేట్ స్కూల్ యాజమని

**మైలవరం , ప్రతినిధి : (జి అశోక్)**
**జూన్ 18 : జన సముద్రం న్యూస్**

ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూళ్లు, పుస్తకాల అమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు, గురువారం ఉదయం మైలవరం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలోవిలేకరులసమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలలో, మరియు ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు, పుస్తకాల అమ్మకాలకు కారణం అవుతున్నాయని ఆయన అన్నారు, మైలవరం మండలంలో శ్రీ చైతన్య, నారాయణ, వివేకానంద పాఠశాలల్లో అడ్డగోలుగా పుస్తకాలు యూనిఫాములు అమ్ముతున్నారని రెండు రోజులుగా ఎస్ఎఫ్ఐ ఆందోళన చేస్తున్న స్థానికంగా ఉన్న ఎంఈఓ రూములకు తాళాలు వేశారు, అయినప్పటికీ పక్కనుండి పుస్తకాల వ్యాపారం కొనసాగుతూనే ఉందని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని అన్నారు, కొన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఎంఈఓ లను బేకాతర చేస్తూ విద్యార్థి సంఘాలను సైతం మీ చేతనైనది చేసుకోండి అంటూ సవాల్ చేస్తూ పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి జోకింగ్ చేసుకోవాలని లేని పక్షంలో సోమవారం కలెక్టర్ గారి సమక్షంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ గా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు, మైలవరం మండల కేంద్రంలో రిసోనన్స్ కాలేజీ పేరుతో గత ఏడాదికాలంగా ఎటువంటి గుర్తింపు లేకుండా విజయవాడ, తిరువూరులో కూడా బ్రాంచ్ లు ఉన్నట్లు పాంప్లెట్స్, బ్యానర్స్, ముద్రించి అత్యంత దుర్మార్గంగా అడ్మిషన్లు చేసి 30 వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని, టీషర్టు యూనిఫార్మాలుగా పెట్టి ప్రచారం చేస్తున్నారని అన్నారు, దీనిపై ఎస్ఎఫ్ఐ పోరాటంతో తిరిగి పాత కాలేజీ నే కొనసాగించేందుకు అంగీకరించారని ఎస్వీఆర్ జి కాలేజీని కొనసాగించాలని తక్షణమే బోర్డులు తొలగించాలని, ఎవరైతే తప్పు పద్ధతులలో కళాశాలను నడుపుతున్నారో కళాశాల యాజమాన్యంపై ఆర్ఐఓ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మైలవరం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అనిల్ కుమార్, కె సురేష్, ఎం చరణ్ తేజ్, హర్ష, దేవేంద్రనాథ్ పాల్గొన్నారు

# జి కొండూరు మండల కేంద్రంలో (ఎస్ ఐ ఆర్) ఇంటింటి ఓటర్ సర్వేలి

**మైలవరం,జూన్ 18:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా నేడు జి. కొండూరు గ్రామంలో ఇంటింటి ఓటర్ సర్వే నిర్వహించారు.

ఈ సర్వేలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, (బి ఎల్ ఓ) మేఘన తో కలిసి తెదేపా సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ అంకెం సురేష్ , బురుసు శివ , పజ్జురు వెంకటేశ్వరావు మేచారపు వెంకట్రావు యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ అంకెం సురేష్ మాట్లాడుతూ "ఓటరు జాబితాను పారదర్శకంగా తయారు చేసేందుకు( ఎస్ ఐ ఆర్)సర్వే దోహదపడుతుంది. ప్రజలంతా (బి ఎల్ ఓ) లకు సహకరించి ఫారాలు పూర్తి చేసి ఇవ్వాలి. డబుల్ ఓట్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించాలి" అని కోరారు.





# వాదాలకుంటలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి.



వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**


ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా, గ్రామాల్లో నాణ్యమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు. గురువారం గోపాలపురం మండలం, వాదాలకుంట గ్రామంలో వడ్లమూడి రమేష్ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'సూర్యలక్ష్మి వాటర్ ప్లాంట్'ను ఆయన ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

సురక్షితమైన తాగునీరు అందకపోవడం వల్ల వచ్చే వ్యాధుల నివారణకు ఇటువంటి శుద్ధజల కేంద్రాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి ప్రజాహిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.

ప్రజల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గురువారం ఏలూరు వాస్తవ్యులు వడ్లమూడి శేషగిరిరావు కుటుంబ సభ్యులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# శేరేపాలెం అంగనవాడిలో గ్రాడ్యుయేషన్ డే




**మొగల్తూరు జూన్ 18 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

సీడీపీఓ బి ఊర్మిళ ఆదేశాల మేరకు శేరేపాలెం పంచాయతీ పరిధిలో శేరేపాలెం గురువు అంగన్వాడీ కేంద్రం నందు ప్రీ ప్రైమరీ పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఏర్పాటు చేసి చిన్నారుల తల్లితండ్రులకి పిల్లల అభివృద్ధి లో తల్లితండ్రుల పాత్ర మరియు నైతిక విలువలుతో కూడిన భవిష్యత్తు పిల్లలుకి అందించాలి అని చిన్నారుల అభివృద్ధికి ప్రతి తల్లి తండ్రి తనవంతు కృషి చేయాలి అని ఇతర విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్ ఐసిడిఎస్ సూపర్ వైసర్ పి విజయకుమారి, అవగాహనా కల్పించారు పిల్లలు, తల్లి తండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు పాలొగొన్నారు.